| | | | |
|---|---|---|---|
| Published Date: | Tuesday 9th July, 2019 | Publication: | Andhra Jyoti (Telugu) [Hyderabad] |
| Journalist: | Bureau | Page No: | 10 |
| MAV/CCM: | 43,988/15.71 | Circulation: | 110,982 |


# పబ్లిక్ ఇష్యూకు స్టెర్లింగ్ అండ్ విల్సన్

## రూ.4,500 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ : స్టెర్లింగ్ అండ్ విల్సన్ సోలార్ లిమిటెడ్ (ఎస్‌డబ్ల్యూఎస్ఎల్) పబ్లిక్ ఇష్యూకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఆమోదం తెలిపింది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.4,500 కోట్లు సమీకరించనుంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ చైర్మన్ ఖుర్షీద్ యజ్దీ దారువాలా, షాపూర్జీ పల్లోంజీ, కంపెనీ ప్రమోటర్లు వాటాలను విక్రయించనున్నారు. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి కంపెనీ ఈ ఏడాది ఏప్రిల్ 15న సెబీకి ముసాయిదా (డీఆర్‌హెచ్‌పీ)ను దరఖాస్తు చేసింది. ఎస్‌డబ్ల్యూఎస్ఎల్ ఐపీఓకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, క్రెడిట్ స్విస్ సెక్యూరిటీస్ (ఇండియా), డాయిష్ ఈక్విటీస్ ఇండియా, ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్.. గ్లోబల్ కో ఆర్డినేటర్స్‌గా వ్యవహరించనుండగా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఇండస్ఇండ్ బ్యాంక్, యెస్ సెక్యూరిటీస్ వ్యవహరించనున్నాయి.